



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
ఫిబ్రవరి 20, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## సీఈసీగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్

18 సంవత్సరాలు నిండిన ప్రతీ భారతీయుడు ఓటర్‌గా మారాలని పిలుపు

ఎన్నికల కమిషనర్‌గా వివేక్ జోషి బాధ్యతల స్వీకరణ



## సీఎం సిద్ధరామయ్యకు భారీ ఊరట



## ప్రమాదంలో 'శ్రీశైలం'

జలాశయం స్పిల్‌వే దిగువన విస్తరిస్తున్న భారీ గుంత



# బీఆర్‌ఎస్ ప్రస్థానం, తెలంగాణ బతుకుచిత్రం వేర్వేరుకాదు: కేసీఆర్

- ఆవిర్భావ దినోత్సవమైన ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ
- ఏప్రిల్‌లో రాష్ట్ర ప్లీనరీ.. ఆరోజు నుంచే పార్టీ సభ్యత్వ నమోదు
- గ్రామస్థాయి నుంచి పార్టీ సంస్థాగత నిర్మాణానికి చర్యలు
- కార్యకర్తలు, పార్టీ విభాగాల కోసం శిక్షణా కార్యక్రమాలు
- ప్రజాసమస్యలపై బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలు
- బీఆర్‌ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్ దిశానిర్దేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 19 : బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ (సిల్వర్ జూబ్లీ) వేడుకలను ఏడాదంతా జరుపుకునే విధంగా కార్యాచరణ రూపొందించాలని పార్టీ అధినేత కే చంద్రశేఖర్‌రావు గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. బుధవారం తెలంగాణభవన్‌లో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో

(మిగతా 2వ పేజీలో)



# పెండింగ్‌లో ప్రాధాన్యం

- ఆర్థిక బిల్లుల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వ కొత్త సూత్రం
- 15 రోజులకోసారి సీఎం, డిప్యూటీ సీఎంల భేటీ?
- టోకెన్లు వచ్చి పెండింగ్‌లో ఉన్న బీఆర్‌ఎస్ హయాంలోని బిల్లుల చెల్లింపుపై చర్చ

హైదరాబాద్: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బిల్లుల చెల్లింపులో ప్రాధాన్యం పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ బిల్లుల మంజూ రు క్రమంలో వస్తున్న అపవాదులు, ప్రతిపక్షాలు మోపు తున్న నిందలకు చెక్ పెట్టేలా అందుబాటులో ఉన్న నిధుల ను బట్టి ప్రాధాన్యతల వారీగా మంజూరు చేయాలని భావి స్తోంది. ఇందుకోసం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలు ప్రతి 15 రోజులకోసారి సమా వేశం కావాలని, ఈ బిల్లులపై చర్చించి అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ముందుకెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో చేసిన పనులకుగాను టోకెన్లు వచ్చి పెండింగ్‌లో ఉన్న బిల్లుల గురించి ఈ సమావేశంలో చర్చించి తగిన విధంగా నిర్ణయాలు తీసుకుంటారని తెలుస్తోంది. ప్రతినెలా రాష్ట్ర ఖజానాపై పెద్దభారం పడకుండా, తక్కువ నిధులతో ఎక్కువమందికి ప్రయోజనం కలిగే విధంగా ఉండే బిల్లులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, పాఠశాలల్లో పుస్తకాలు, క్రీడా పరికరాల సరఫరా, మెడికల్ బిల్లులు, ఆరోగ్యశ్రీ ట్రస్టు, సర్పంచ్‌లకు రూ.5 లక్షల లోపు బిల్లులను వీలున్నంత త్వరగా క్లియర్ చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది. తద్వారా ఇష్టారాజ్యంగా బిల్లులు ఇస్తున్నారన్న విమర్శలకు చెక్ పెట్టాలనేది అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కాంగ్రెస్ పార్టీ పెద్దల ఉద్దేశమనే చర్చ ప్రభుత్వవర్గాల్లో జరుగుతోంది.

### అంతర్గత విమర్శలకూ తావు లేకుండా

మరోవైపు రాష్ట్ర ప్రభుత్వంలో భాగమైన మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా బిల్లుల మంజూరులో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తాము చెప్పినా బిల్లులు రావడం లేదనే అసంతృప్తితో వారున్నారనేది

(మిగతా 2వ పేజీలో)



# ఢిల్లీ సీఎం రేఖా గుప్తా

## ఢిల్లీకి నాలుగో మహిళా ముఖ్యమంత్రి

న్యూఢిల్లీ: పదకొండు రోజుల సస్పెన్స్‌కు తెర పడింది. ఢిల్లీ ముఖ్యమంత్రి ఎవరో తేలిపోయింది. కొన్నాళ్లుగా ముఖ్యమంత్రులుగా కొత్త ముఖాలకు అవకాశమిస్తున్న ఆనవాయితీని ఢిల్లీ విషయంలోనూ బీజేపీ అధిష్టానం కొనసాగించింది. అంతటితో ఆగకుండా ఓ మహిళకు పట్టం కడుతూ బుధవారం అనూహ్య నిర్ణయం తీసుకుంది. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన 50 ఏళ్ల రేఖా గుప్తాను సీఎంగా ఎంచుకుంది. సుష్మా స్వరాజ్ (బీజేపీ), షీలా దీక్షిత్ (కాంగ్రెస్), ఆతిశి (ఆప్) తర్వాత ఆమె ఢిల్లీకి నాలుగో మహిళా సీఎం కానున్నారు. మదన్‌లాల్ ఖురానా, సుష్మ, సాహెబ్‌సింగ్ వర్మ తర్వాత రాష్ట్రానికి మొత్తమ్మీద నాలుగో బీజేపీ సీఎం కూడా. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రస్తుతం మహిళలెవరూ సీఎంగా లేరు. దాంతో ఆ పార్టీ నుంచి ఏకైక మహిళా ముఖ్యమంత్రిగానూ రేఖ నిలవనున్నారు. దేశవ్యాప్తంగా చూస్తే మమతా బెనర్జీ తర్వాత రెండో మహిళా సీఎం అవుతారు. గురువారం సాయంత్రం రాంలీలా మైదానంలో అట్టహాసంగా జరిగే బహిరంగ సభలో రేఖ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నేతలతో పాటు సినీ, పారిశ్రామిక ప్రముఖులు కూడా పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొననున్నారు. రేఖకు అమిత్ షా అభినందనలు తెలిపారు. రాజధాని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఆమె నాయకత్వంలో నూతన బీజేపీ ప్రభుత్వం రేయింబవళ్లు కృషి చేస్తుందని ఆశాభావం వెలిబుచ్చారు. తాజా మాజీ సీఎం ఆతిశితో పాటు ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ కూడా రేఖకు అభినందనలు తెలిపారు.

### పర్వేశ్ అనుకున్నా...

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించి ఆప్ పదేళ్ల పాలనకు తెర దించడం తెలిసిందే. రాష్ట్రంలో 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత అధికారం

(మిగతా 2వ పేజీలో)

# ఏపీ అనధికార నీటి తరలింపును అడ్డుకుంటాం

- 2 రాష్ట్రాల మధ్య న్యాయబద్ధమైన నీటి పంపిణీకి చర్యలు
- కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ హామీ
- రాష్ట్ర మంత్రి ఉత్తమ్ చేసిన విజ్ఞప్తులపై సానుకూల స్పందన
- 'మేడిగడ్డ'పై నెలాఖరులోగా ఎన్డీఎస్ఏ నివేదిక అందజేస్తాం
- ప్రాజెక్టులకు అనుమతులు, నిధుల ప్రతిపాదనలు పరిశీలిస్తాం



హైదరాబాద్: శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి ఏపీ అనధికారికంగా నీళ్లను తరలించుకోవడాన్ని అడ్డుకోవడంతో పాటు ఏపీ, తెలంగాణ మధ్య న్యాయమైన రీతిలో నీటి పంపిణీ జరిగేలా కేంద్రం చర్యలు తీసుకుంటుందని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చెప్పారు. మేడిగడ్డ బరాజ్‌పై నెలాఖరులోగా నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ (ఎన్డీఎస్ఏ) నివేదికను అందజేస్తామని తెలిపారు. అఖిల భారత నీటిపారుదల శాఖ మంత్రుల సదస్సులో పాల్గొనుడానికి రాజస్తాన్‌లోని ఉదయ్‌పూర్‌కు వెళ్లిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి బుధవారం అక్కడ సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీతో సమావేశమై చర్చలు జరిపారు.

### కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకోవాలి: ఉత్తమ్

మేడిగడ్డ బరాజ్‌పై ఎన్డీఎస్ఏ ఆధ్వర్యంలో ఏడాది కాలంగా విచారణ సాగుతుండడంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. బరాజ్ పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలతో తుది నివేదికను సాధ్యమైనంత త్వరగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత రబీ సీజన్‌లో ఏపీ శ్రీశైలం జలాశయం, నాగార్జునసాగర్ కుడి కాల్వ ద్వారా అదనపు నీళ్లను అక్రమంగా తరలిస్తోందని చెప్పారు. సాగర్ కింద తెలంగాణలో సాగు చేస్తున్న ఆయకట్టు పంటలు, ప్రత్యేకించి ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో

(మిగతా 2వ పేజీలో)



# ఎల్‌ఆర్‌ఎస్‌కు లైన్‌క్లియర్

- మార్చి 31లోపు చెల్లిస్తే ఫీజులో 25 శాతం రాయితీ
- 2020 ఆగస్టు 28 నాటికి ఉన్న లేఅవుట్లకు పథకం వర్తింపు
- గతంలో ప్లాట్లు కొని రిజిస్ట్రేషన్ చేసుకోని వారికీ రాయితీ
- ఎల్‌ఆర్‌ఎస్ కింద గతంలో దరఖాస్తు చేసుకోని వారికీ చాన్స్
- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి,శ్రీధర్‌బాబు సమీక్ష
- వేగంగా దరఖాస్తుల పరిశీలనకు ఆదేశం
- ఖజానాకు 20 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా

హైదరాబాద్: నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకానికి (ఎల్‌ఆర్‌ఎస్)కు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. బుధవారం సచివాలయంలో ఎల్‌ఆర్‌ఎస్ అంశంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఉన్నతస్థాయిలో సమీక్షించారు. ఎల్‌ఆర్‌ఎస్ పథకం అమలును వేగవంతం చేయాలని నిర్ణయించారు. 2021లో ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకొన్నవారిలో.. 2020 ఆగస్టు 28కు ముందు నాటి అక్రమ లేఅవుట్లనే క్రమబద్ధీకరించనున్నారు. మార్చి 31వ తేదీలోపు పూర్తిగా ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించినవారికి 25శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకోని వారికి, లేఅవుట్లలో పెద్ద సంఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల క్రమబద్ధీకరణకు కొన్ని వెసులుబాట్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఒక లేఅవుట్‌లో 10శాతం ప్లాట్లు రిజిస్టరై.. 90శాతం ప్లాట్లు మిగిలిపోయినా ఎల్‌ఆర్‌ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్ చేసుకునే అవకాశం కల్పించారు. ప్లాట్లు కొనుగోలు చేసి సేల్‌డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా క్రమబద్ధీకరణ చాన్స్ ఇచ్చారు. ఈ కేటగిరీల వారికి కూడా మార్చి 31లోగా ఎల్‌ఆర్‌ఎస్ చేసుకుంటే, ఫీజులో 25 శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ పథకాన్ని రోజు వారీగా సమీక్షించాలని కూడా

(మిగతా 2వ పేజీలో)





# బండారి పద్మరెడ్డికి నివాళులర్పించిన సభాపతి గడ్డం ప్రసాద్





కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 19:ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి వదిన బండారి పద్మ రెడ్డి దశదిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రముఖ నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.బుధవారం కీసర మండలం లోని చీర్యాల లోగల బండారి వ్యవసాయ క్షేత్రంలో బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ దశదిన కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు.రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్,సుధీర్ రెడ్డి,సంజయ్,మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డిలు పాల్గొని ఘనంగా బండారి పద్మ రెడ్డి కి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి వారి సంతాపం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మెన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్,రావుల శ్రీధర్ రెడ్డి, నందికంటి శ్రీధర్,మాజీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఈనాడు ఎడిటర్ డి.ఎన్.ప్రసాద్, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి,జేరిపోతుల ప్రభుదాస్,బొంతు శ్రీదేవి యాదవ్, బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు,సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, పావని, గుండారం శ్రీనివాస్ రెడ్డి,గొల్లూరి అంజయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,వంజరి ప్రవీణ్ కర్రీపే,కాసం మహిపాల్ రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## ఎల్బీనగర్ లో కులగలన సర్వేను పరిశీలించిన టిపిసిసి కార్యదర్శి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్

ఎల్బీనగర్,19 ఫిబ్రవరి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగనన సర్వే లో భాగంగా నేడు ఎల్. బి నగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ లో బీసీ కమిషన్ మెంబర్ రాపోలు జయ ప్రకాష్ తో కలిసి వివిధ కాలనీలలో పర్యటించి టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి సర్వ వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2014 నుండి అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేసి అందులో వెనుకబడిన తరగతులను ఎస్సీ, ఎస్టీ, బీసీ ముస్లిం మైనార్టీ కులాలను తక్కువ శాతం చూపిస్తూ ప్రజలకు దొంగ లెక్కలు చూపించారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య,రాజకీయ మరియు కుల సర్వే 2024-2025 వివిధ ప్రజా సంఘాల, సామాజిక వేత్తల, మేధావులు ఇతరుల అభిప్రాయాలను సేకరించి కులగల సర్వే చేపట్టారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల వెనుకబడిన కులాలకు ప్రభుత్వం పెద్దపీట చేస్తుందని, అదే విధంగా ఎస్సీ వర్గీకరణకు ఎస్సీ కమిషన్ ఇచ్చిన నివేదికకు ప్రజా ప్రభుత్వ క్యాబినెట్ వెంటనే ఆమోదం తెలపడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.







## రాయికల్ మండలంలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 19 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భారతీయ జనతా పార్టీ మూటపెల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ చరిత్ర గతిని మార్చి హైందవి స్వరాజ్య లక్ష్యం దిశగా తన పోరాటం కొనసాగించాడని ధర్మ రక్షణ కోసం తను చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శం అని కొనియాడాడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి రాజశేఖర్, నాయకులు గొనె నరేష్, ఆర్గుల రాజేందర్, బూడిమే మనోజ్, మసీద్ రాజేష్, పళ్ళికొండ మనోహర్, బూడిమే నాగరాజు, కొత్తపెల్లి అజయ్ చారీ, ప్రవీణ్, అభిషేక్, ఉదయ్, వినయ్, సిద్దు తదితరులు పాల్గొన్నారు

### అల్లీపూర్, కిష్టంపేట, ఆలూరు లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

రాయికల్ మండలం అల్లీపూర్ లో రైడర్స్ యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో రైడర్స్ యూత్ అధ్యక్షులు ఎర్ర వేణి రవి, అంగడి పరమేశ్వర్, మోర వెంకటేశం, మధు, ఆదర్శ్, రత్నాకర్ రావు, పోతు శ్రీనివాస్, రాజేందర్, రాజం, వేణు, కారోబార్ రాజేందర్, గిల్ల రమేష్, నీలి నవీన్, ఎర్ర వేణి వినయ్, సుతారి తిరుపతి, రైడర్ సభ్యులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

కల్వకుర్తి ఫిబ్రవరి 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రద మైందని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ అన్నారు. గట్టిప్పలపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి, బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయునీలు కవిత జి.భాగ్యలక్ష్మి, సంధ్య లను మంగళవారం పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ ఆధ్వర్యంలో అధ్యాపక బృందం శాలువా , జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో వారు చేసిన సేవలు మరువలేనివని ప్రధానోపాధ్యాయులు రమేష్ అన్నారు. విద్యార్థులకు అందించిన బోధన విధానంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, పెద్దలపట్ల గౌరవం,మర్యాద లను వారు నూరిపోవడం జరిగిందన్నారు. అలాగే బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ గురువులపట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యతను మరవకుడదన్నారు. మంచిగా చదువుకొని ఉన్న ఊరుకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. సన్మానానికి ఆహ్వానించి సత్కరించిన ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయుడు మారుతి, ఉపాధ్యాయులు పూజ శ్రీ, విజయలక్ష్మి లతో పాటు పాఠశాల సిబ్బందికి బదిలీపై వెళ్లిన అదే ఒక బృందం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్న చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..(ధనుంజయ్ నేత) ..ఫిబ్రవరి : 19 మహేశ్వరం నియోజకవర్గంలోని అల్మస్ గూడ, బాలాపూర్ శివాజీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ...హైందవ సామ్రాజ్య స్థాపనే ధ్యేయంగా మొగలాయిలను ఎదిరించిన ధీరుడు... ధర్మ రక్షణనే తన ప్రాణంగా భావించిన కర్మవీరుడు.ఆసేతు హిమాచలం హైందవ సామ్రాజ్య స్థాపన గావించి, ఛత్రపతిగా రాజ్యపాలన చేసిన సమస్త హైందవ జాతి హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ తన తల్లి నేర్పిన క్రమశిక్షణతో ప్రజల పట్ల మహిళల పట్ల ఉండేవారు అన్నారు. అలాగే స్వతహాగా భవాని మాత భక్తుడైన చత్రపతి శివాజీ మహారాజ్ దేవాలయాల స్థాపన కోసం, వాటి పరిరక్షణ కోసం కృషి చేశారని యుద్దాలు చేసి తమ రాజ్యంలో ప్రజలందరికీ మంచి పరిపాలన ఇవ్వగలిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర జైహింద్, వివిధ పార్టీల నాయకులు రామిడి వీరకర్ణ రెడ్డి, కోలన్ శంకర్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గిరి ముదిరాజ్ యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ మీనాక్షి ప్లాజలో దొంగల బీభత్సం
### 21 తులాల బంగారం 20వేల నగదు ఎత్తుకెళ్లిన దుండగులు

దేవరకొండ ఫిబ్రవరి 19 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని తాటి కోల్ ఎక్స్ రోడ్లో గల మీనాక్షి ప్లాజాలో మూడవ అంతస్తు భవనంలో ని 304 ప్లాట్ లో బుధవారం నాడు దొంగలు పడి బీభత్సం సృష్టించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ పట్టణానికి చెందిన శీలా వాసు బుధవారం నాడు ఉదయం హైదరాబాద్ కు వెళ్లి అదే రోజు సాయంత్రం ఇంటికి వచ్చి చూడడంతో ఇంట్లోనే వస్తువులు చిందరవందరగా ఉండడంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధితుని సమాచారం మేరకు 21 తులాల బంగారం, 20వేల రూపాయల నగదును దుండగులు దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. సంఘటన స్థలంలో పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నామని ఎస్సైలు రమేష్ నారాయణరెడ్డి కోటేష్ లు తెలిపారు.



## దాతృత్వం చాటుకున్న చిన్ననాటి స్నేహితులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 19 : చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన పల్చం గణేష్ ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. స్నేహితుని మరణ వార్త తెలుసుకున్న 1999-2000 బ్యాచ్ కి చెందిన పదవ తరగతి బాల్యమిత్రులు పల్చం గణేష్ కు కుటుంబానికి తమ వంతు సహాయంగా కింద 19000 రూపాయలు ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందించడం జరిగింది. బాతరాజు రామలింగం, తూర్పుంటి లింగస్వామి, పల్సం రమేష్ పున్న నరసింహ బందెల మల్లేష్, దేవరకొండ అంజనా చారి.తదితరులు పాల్గొన్నారు





## విద్యుత్ ఘాతంతో అవుట్సోర్సింగ్ కార్మికుడు మృతి

కీసర,వార్త మిర్రర్,ఫిబ్రవరి 19:విద్యుదాఘాతంతో ఔట్సోర్సింగ్ కార్మికుడి మృతి చెందిన సంఘటన రాంపల్లి ఆర్ఎల్ నగర్లో చోటుచేసుకుంది.విద్యుత్ స్తంభంపై మరమ్మతులు చేస్తుండగా ఔట్సోర్సింగ్ కార్మికుడు లక్ష్మీనారాయణ విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు.కీసర సీఐ కస్పరాజు శ్రీనివాస్,ఎస్ఐ హరిప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు యాదాద్రి-భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రాయరావుపేటకు చెందిన లక్ష్మీనారాయణ (36) గతంలో పోచారం మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేశాడు.జీతాలు సక్రమంగా అందకపోవడంతో ఉద్యోగాన్ని వదిలి రాంపల్లి ఆర్ఎల్ నగర్లో నివసిస్తూ నాగారం విద్యుత్ సబ్స్టేషన్లో తాత్కాలిక కార్మికుడిగా పనిచేస్తున్నాడు.బుధవారం విధుల్లో భాగంగా విద్యుత్ స్తంభంపై మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై కింద పడిపోయాడు.తీవ్ర గాయాల పాలైన అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న కీసర పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారని పోలీసులు తెలిపారు.

# మల్కాం చెరువు తరహాలో తటాకాల సుందరీ కరణ

**జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి**

**హెచ్ఎండిఏ అధికారులతో కలిసి చెరువుల పరిశీలన**

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జోన్ లో తటకాలను పూర్తిస్థాయిలో సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. మల్కం చెరువు తరహాలో గంగారం ,పటేల్ కుంట చెరువులను అభివృద్ధిపరిచి ఆహ్లాదానికి నెలవుగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. హెచ్ఎండిఏ ,జిహెచ్ఎంసి అధికారులతో కలిసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి బుధవారం పటేల్ కుంట ,గంగారం చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ ఎం డి ఏ నిధులతో చెరువుల అభివృద్ధి, సుందరీ కరణ చర్యలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. చెరువుల విస్తీర్ణం గుర్తించి చుట్టూ పటిష్టమైన బండ్ ఏర్పాటు ,లాన్, వాకింగ్ ట్రాక్, అందమైన విద్యుత్ లైట్లు, చిన్నారులకు ఆటపరికరాలను ఏర్పాటు చేస్తామన్నారు . ఇందుకు సంబంధించి సమర్థమైన ప్రణాళికలను రూపొందించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులకు సూచించారు .చెరువుల సుందరీ కరణ, అభివృద్ధికి సంబంధించిన పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా ముందస్తుగా న్యాయపరమైన అంశాలన్నింటిని పరిష్కరించి ముందుకు సాగాలని ఆదేశించారు. మాల్స్ ,హాల్స్ లకు ప్రత్యామ్నాయాలుగా పచ్చదనంతో ఆహ్లాదం అందించేలా చెరువుల సుందరీ కరణ చేస్తామన్నారు .ప్రతి చెరువును పిక్నిక్ స్పాట్గా మలచి శేరిలింగంపల్లి జోన్ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసేలా చర్యలు చేపడతామని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు .వీటి పర్యవేక్షణ పై ఏర్పాటు చేసిన అధికారులు విలువైన స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా విజిలెన్స్ పెట్టాలని, చెరువుల పరిసరాలలో నిర్మాణ, ఇతర వ్యర్థాలు వేయకుండా పకడ్బందీగా పర్యవేక్షించాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డి ,వైద్యాధికారి డాక్టర్ రవి, డిఈ దుర్గాప్రసాద్ ,ఇరిగేషన్ డీ ఈ



నళిని, హెచ్ఎండిఏ అధికారులు పాల్గొన్నారు.శేర్లింగంపల్లి జోన్ పరిధిలోని దుర్గం చెరువును హెచ్ఎండిఏ ,ఇరిగేషన్ అధికారులతో కలిసి జాయింట్ తనిఖీని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మురుగునీరు చేరకుండా చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై అధికారులతో జోనల్ కమిషనర్ సమీక్షించారు. ప్రత్యేక పైప్లైన్ ద్వారా మురుగునీటి డైవర్షన్ చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువు పరిసరాలలో నివసించే ప్రజల నివాసాల నుంచి వచ్చే మురుగునీరు చెరువులోకి చేరకుండా, స్వతహాగా పైప్ లైన్లతో డ్రైనేజీలకు అనుసంధానించుకునేలా అవగాహన కల్పించాలని జోనల్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ సీఈ రవీందర్ డిప్యూటీ శివకుమార్ రెడ్డి, ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ నళిని ,ఏఈ పావని , డీసి ముకుంద రెడ్డి ,ఎలక్ట్రికల్ ఈ ఈ మల్లికార్జున్ వైద్యాధికారి చంద్రశేఖర్ ,ఎంటమాలజీ సహా ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## నవయుగ వైతాళికుడు శివాజీ

## చిత్రపటానికి పూలమాల వేసిన టిఆర్ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

గద్వాల్, ఫిబ్రవరి 19(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్)

తరగని స్ఫూర్తి నానాటికీ పెరుగుతున్న ఖ్యాతి హిందూ సమాజంపై ఎక్కడ దాడి జరిగినా నేనున్నానంటూ అభయం కల్పించిన వీరుడు వేసిన ప్రతి అడుగు హైందవ సమాజ ఔన్నత్యానికే అనేది సత్యం. వెన్ను చూపని ఆయన పోరాటంలో కుటుంబాన్ని కోల్పోయాడు. వారి త్యాగాలు హిందూ సమాజానికి సదా ఆదర్శం."అదిగో ఛత్రపతి... ధ్వజమెత్తిన ప్రజాపతి... భరతమాత నుదుటిపై నెత్తుటి తిలకం దిద్దిన మహావీరుడు" ఆయన గురువైన సమర్థ రామదాసు పరీక్షలో నెగ్గి గురు భక్తిని చాటుకున్న వీరుడు తల్లిపై అమితమైన ప్రేమ కలిగిన యుద్ధ వీరుడు అతడే ఛత్రపతి శివాజీ మహారాజ్ 398వ జయంతి వేడుకలు బుధవారం గద్వాల్ జిల్లా, మల్దకల్ మండల కేంద్రంలో గ్రామ అధ్యక్షులు సి.నర్సిములు అధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, ఏబిడియంఎస్ ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల బండలయ్య, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న,అధ్యక్షులు జిలానీల నాగన్న, గద్వాల్ జిల్లా ఉపాధ్యక్షులు ఐజ సి.నర్సిములు, జిల్లా నాయకులు సి.వెంకటేష్,గ్రామ కోశాధికారి సి.నర్సిములు,అమరచింత మండల అధ్యక్షులు ఎస్.శ్రీనివాస్, మద్దిలేటి,జులకల్ శివ, రామారావు,తిమ్మాజిపల్లి వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ను అకర్మించిన చిరు వ్యాపారులు

**- ట్రాఫిక్ జామ్ కు కారణమవుతున్న పట్టించుకోని అధికారులు**

**- అక్రమంగా వెలిసిన షాపులు తొలిగించాలని కోరుతున్న ప్లాట్ యజమాని**

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి : నగరం లో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించడానికి అధికారులు ఆడఫాదడపా చర్యలు తీసుకుంటారు. కానీ ట్రాఫిక్ ను క్రమబద్దికరించడం కోసం జీ. హెచ్. ఎం. సి, ట్రాఫిక్ పోలీసులు కలిసి సంయుక్త%శీ%గా రోడ్డు విస్తరణ చర్యలు చేపట్టాలని వాహనదారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, మాతృశ్రీ నగర్ లోని జాతీయ రహదారి మియాపూర్ మెట్రో స్టేషన్ నుండీ కల్వరి టెంపుల్ కు వెళ్లేదారికీ ఇరువైపులా రోడ్డును ఆక్రమించి చిరు వ్యాపారులు విచ్చలవిడిగా షాపులు, షెడ్లు వేశారు. ఈ విషయమై గతంలో అధికారులు షాపులను తొలిగించినప్పటికి కొన్నాళ్ళు ఆగినా, మళ్ళీ యధావిధిగా షాపులు కొనసాగాయి. ఇప్పుడు తాజాగా మరికొందరు అక్రమంగా షాపులు, షెడ్లు వేసి రోడ్డును మొత్తం ఆక్రమించారు. ధీంతో రోడ్డు మొత్తం కుంచించుకుపోయి ఇరుకుగా మారింది. షాపులకు వచ్చే వాళ్ళు తమ వాహనాలను రోడ్లపైనే నిలిపి ఉంచడం తో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ట్రాఫిక్ జామ్ తో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అధికారులు ఒక్కసారి ఇటు చూడండి...శేరిలింగంపల్లి జోనల్ డిమాలేషన్, చందానగర్ సర్కిల్



టౌన్ ప్లానింగ్, మియాపూర్ ట్రాఫిక్ అధికారులు ఇటు చూడాలని స్థానికులు కోరుతున్నారు. స్థానికుల కోరికను దృష్టిలో పెట్టుకొని రోడ్డును అక్రమించిన అక్రమ షెడ్లు, షేటర్లు తొలగించి రోడ్డును విస్తరించాలని కోరుతున్నారు. ఇప్పటికే అనేక ప్రమాధాలు జరుగుతున్నాయని, ఇంకా ముందు ముందు జరగకూడదు అంటే రోడ్డును విస్తరించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.



## సంక్షేమ పథకాలు రజక వృత్తిదారునికి

## అందేలా బడ్జెట్ కేటాయించాలి ? జిలానీల నాగన్న

**బ్యాంకులు షరతులు లేని రుణాలు వృత్తిదారులకు ఇవ్వాలి ?కేతూరి శివన్న**

గద్వేల్, ఫిబ్రవరి 19(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):

ప్రత్యేక తెలంగాణా సాధించుకుని 11 సం.లు గడిచిన రజక వృత్తిదారుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందని ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జిలానీల నాగన్న అన్నారు.గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో బుధవారం గ్రామ అధ్యక్షులు సి.నర్సిములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల ముఖ్యనాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, ఏబిడియంఎస్ ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల బండలయ్య,ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న, అధ్యక్షులు జిలానీల నాగన్న, జిల్లా ఉపాధ్యక్షులు సి.నర్సిములు హాజరయ్యారు . ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకు న్నారు ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఏర్పాటైన ప్రభుత్వం కావున రజక సంక్షేమం కోసం 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల అధ్యక్షులు నర్సింహులు మాట్లాడుతూ వృత్తిదారుల పనిముట్ల కోసం వారి సంక్షేమం కోసం ప్రతి కుటుంబానికి 2 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సి.వెంకటేష్ , జులకల్ రామారావు,జులకల్ శివ,తిమ్మాజిపల్లి వెంకట్ రాములు ,గ్రామ కోశాధికారి నర్సిములు,అమరచింత మండల అధ్యక్షులు ఎస్. శ్రీనివాస్ ,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు




## ఆహార నియమాలు, వ్యక్తిగత

## పరిశుభ్రతతో విద్యార్థినిలు చదువులో రాణించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

మిర్యాలగూడ, ఫిబ్రవరి 19:- (వార్త మిర్రర్) విద్యార్థినిలు చదువులకు ఆటంకం కలగకుండా రుతు క్రమంలో ఆరోగ్య నియమాలు పాటించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో- భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా, కిశోర బాలికలకు ఋతుక్రమంపై అవగాహన సదస్సు మిర్యాలగూడ రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ త్రిపాఠి మాట్లాడుతూ, కిశోర బాలికలకు ,బాలికలు ఋతుక్రమం సమయంలో పాటించ వలసిన జాగ్రత్తలు, ఆహార నియమాలు, వ్యక్తిగత పరిశుభ్రత గురించి మరియు ఋతుక్రమ సమస్యలు వారు ఎంచుకున్న లక్ష్యాలకు ఆటంకం కలిగించకుండా ఉండాలంటే ,తగిన పౌష్టికాహారం ను తీసుకోవాలని చెప్పడం జరిగింది. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ అధికారిణి కృష్ణవేణి మాట్లాడుతూ బాలికలకు సమాజంలో సమస్యలు ఎదురైనప్పుడు, ధైర్యంగా ఎదుర్కోవాలని, ఒక లక్ష్యంను ఏర్పాటు చేసుకోవాలని, వారి భవిష్యత్తును బంగారు బాటగా మలచుకోవాలని వివరించారు. అదేవిధంగా కార్యక్రమంలో గుడ్ యూనివర్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తబసుమ్ బాలికలకు అవగాహన కల్పించి రీ యూజబుల్ ప్యాడ్స్ అందజేశారు. కార్యక్రమంలో బిఆర్బి కో ఆర్డినేటర్ హరిత, మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్.గీతావాణి, వేములపల్లి పిహెచ్సి డాక్టర్ సుచరిత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సఖి లీగల్ కౌన్సిలర్ గీత, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల విద్యార్థినులు, టీచర్స్ పాల్గొన్నారు.

## చత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





సంస్థాన్ నారాయణపుర్, ఫిబ్రవరి 19(వార్త మిర్రర్ ప్రతినిధి ఉప్పల వెంకటేష్):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో చత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మన హైందవ ముద్దుబిడ్డ హైందవ సామ్రాజ్య స్థాపకుడు 378 యుద్ధాలను గెలిచినటువంటి వీరుడు సాక్షాత్ ఆ పరమేశ్వరుని మెప్పించి వీర ఖడ్గాన్ని పొందినటువంటి వీర శివాజీ మొఘల్ సామ్రాజ్యాన్ని గడగడగాంచిన మగధీరుడు భరతమాత కన్నా హిందూ ముద్దుబిడ్డ న్యాయం ధర్మం సత్యం ప్రేమ ఇలాంటి సగ్గునాలన్నీ కలిపిన సుగుణాది రాముడు వీరమాత జిజియా బాయ్ గారాల పట్టి చత్రపతి శివాజీ మహారాజ్ పుట్టినరోజు ఈ గొప్ప రోజును హ మహానుభావున్ని స్మరించుకుంటూ శివాజీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల నాగరాజు, బైకని నరేందర్, చత్రపతి యూత్ సభ్యులు వినుకొండ శ్రీనివాస్, కొండ నవీన్,కొండ జగదీష్, మిరియాల శ్రీహరి, దేవరకొండ రాము, పానకట్ల అనిల్, బద్దం నరేష్, చెదురుపల్లి శ్యామ్, ఇడుకుల అరుణ్, కాలే కోటేశ్,పోలోజు భూషణ్, వినుకొండ కిరణ్, , చెదురుపల్లి సాయి, వినుకొండ అజయ్, దేవరకొండ కార్తీక్, మహేష్, ఉపేందర్, చందు, భరత్, ఉదయ్,శివాజీ వీరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపక్షం రిపోర్టర్ గౌస్

## కుటుంబానికి 5000 రూ.ఆర్థిక సహాయం అందజేసిన

**టిజేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్**

రామన్నపేట, ఫిబ్రవరి 19(వార్త మిర్రర్ ప్రతినిధి ఉప్పల వెంకటేష్):యాదాద్రి భువనగిరి జిల్లారామన్నపేట మండలానికి చెందిన ప్రజాపక్షం రిపోర్టర్ మొహమ్మద్ గౌస్ ఇటీవల గుండెపోటుతో స్వర్గస్తులయ్యారు.బుధవారం వారి ఇంటికి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబాకలిసి వారి కుటుంబ సభ్యులను పరమార్శించి, మనోధైర్యాన్ని కల్పిస్తూ 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని,రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్ట్ కుటుంబాన్ని ఆదుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎటల్లి శ్రీనివాస్, కుకు డాలా మహేందర్ రెడ్డి, లవణం ఉపేందర్, బత్తులగణేష్ పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ లో చేరిన పలువురు కాంగ్రెస్ నేతలు

**- కాంగ్రెస్ పాలన పై విసుగు చెందే పార్టీ మారుతున్న నేతలు**

**- కండువా కప్పి పార్టీలో స్వాగతం పలికిన దశరథ్ నాయక్**

కల్వకుర్తి కడ్తాల్ ఫిబ్రవరి19 వార్త మిర్రర్ ప్రతినిధి:-కడ్తాల్ మండలంలోని గోవిందాయి పల్లి తండా గ్రామపంచాయతీ నుండి పలువురు యువ కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ యువకులను కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ కండువా కప్పి పార్టీలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి పాలన నచ్చక బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. బీఆర్ఎస్ లో చేరిన వారిలో కేతావత్ గణేష్, పాత్లావత్ జైపాల్, కెతావత్ గోపాల్, సభావత్ మునిందర్, సభావాత్ దశరథ్, సభావత్ నరి, సభావర్ మల్లేష్ లను స్థానిక నాయకులతో కలిసి పార్టీలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ ఎంపిటిసిలు లచ్చిరాం నాయక్ ప్రియా రమేష్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు సంతోష్ కుమార్ గోపాల్ అంజి హంజెద్ శివరాం దాస్య గోపాల్ శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ 398వ జయంతి

**- విద్యార్థులకు బ్యాగులు నోటుపుస్తకాలు పంపిణీ**

కల్వకుర్తి ఫిబ్రవరి 19వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాల లో మంగళవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కల్వకుర్తి ప్రభుత్వ పాఠశాల (చింత చెట్టు బడి) విద్యార్థులకు కల్వకుర్తి శివాజీ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బృంగి వివేకానంద,ఎ.సురేష్ గౌడ్,%జ%. నరేష్,కే.శ్రీధర్,పి.మహేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి నర్సి ాంఢ్డి, కే. సంతోష్ కుమార్, ఎస్.కృష్ణ గౌడ్,యం. శ్రీనివాసులు,టీ.మహేష్,పి. శ్రీనివాస్ గౌడ్, పి. రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలను, పేదలను మోసం చేయడం పాలకులకు పరిపాటిగా మారింది

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహా**




భువనగిరి, ఫిబ్రవరి 19(వార్త మిర్రర్ ప్రతినిధి ఉప్పలవెంకటేష్):కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో గెలవడానికి వ్యవసాయ కూలీలకు, పేదలకు అనేక వాగ్దానాలు ఇచ్చి, సంక్షేమ పథకాలు ప్రకటించి ఎన్నికల్లో గెలిచిన తర్వాత వాటిని అమలు చేయకుండా కూలీలను, పేదలను మోసం చేయడం పాలకులకు పరిపాటిగా మారిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా విమర్శించినారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం పాటుపడతామని చెప్పి మొన్న ప్రకటించిన బడ్జెట్లో సంక్షేమ రంగంతో పాటు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూడా నిధులు తగ్గించారని అన్నారు. ఉపాధి హామీకి 2.5 లక్షల వేల కోట్ల రూపాయలు కేటాయించవలసి ఉంటే కేవలం 86 వేల కోట్ల రూపాయలు కేటాయించడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పెద్ద ఎత్తున కూలీలను తగ్గిస్తూ పనులు కలిపించడం లేదని, చేసిన పనికి వారం వారం వేతనాలు కూడా ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా తగిన నిధులు కేటాయించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలు , పట్టణ కేంద్రాలలో ఉపాధి హామీని అమలు చేస్తామని, ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, దళితులకు 12 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిన హామీని అమలుచేసి మాట నిలబెట్టుకోవాలని సూచించారు. వ్యవసాయ కూలీలు ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ వెంటనే ఉపాధి హామీ పనులు ప్రారంభించి పని అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని నర్సింహ డిమాండ్ చేశారు. ఇంకా ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు , జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య , జూకంటి పౌల్ , జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి , బోయ యాదయ్య , కొండపురం యాదగిరి , మానె సాలయ్య , రాపోతు పద్మ , జాలపు లక్ష్మి , చక్కిల్ల ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గత పదేళ్లుగా ఎల్బీనగర్ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన ప్రజా ప్రతినిధులు

**అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తూ రాజకీయాలు చేస్తున్న ఎమ్మెల్యే తన ప్రవర్తనను మార్చుకోవాలి**

**హెచ్చరించిన మాజీ ఎంపీ మధుయాస్కి గౌడ్**

ఎల్బీనగర్,19 ఫిబ్రవరి గత పదేళ్ల కాలంలో అధికారంలో ఉన్న వాళ్లు ఎల్బీనగర్లో అభివృద్ధిని పట్టించుకోలేదని, కానీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తుంటే రాజకీయాలు చేస్తూ అడ్డుకోవాలని చూస్తున్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ విమర్శించారు. హస్తినాపురం డివిజన్లోని సప్తగిరి హిల్స్ కాలనీలో కార్పొరేటర్ సుజాత నాయక్ తో కలిసి మధుయాష్కి గౌడ్ పర్యటించి, సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రూ. 65 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాల కబ్జాలు, ఆక్రమణలతోనే ఇన్నాళ్లు పాలన సాగించిన కొందరు నాయకులు, అభివృద్ధి పనుల విషయంలో నూ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. గతంలో సప్తగిరి హిల్స్ వాసులకు రోడ్లు, డ్రైనేజీ కోసం అడిగితే ప్రజాప్రతి నిధులం అని చెప్పుకునే నాయకులు ఇబ్బందులు పెట్టారని.. కానీ తమ ప్రభుత్వం కాలనీల్లో నిధులు మంజూరు చేసి రోడ్లు డ్రైనేజీలు మంచి నీళ్లు అందిస్తుంది అన్నారు . రాజకీయాలు మాని అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసి ఎల్బీనగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు.



కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, డివిజన్ల అధ్యక్షులు శశిధర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, కుంట్ల నరసింహ యాదవ్, మకుటం సదాశివుడు, వేణుగోపాల్ యాదవ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుడ్డా సత్యనారాయణ, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోహన్ రెడ్డి, గణేష్ రెడ్డి, నాయకులు దేరంగుల కృష్ణ, దాము మహేందర్ యాదవ్, దుర్గా రెడ్డి, పసుపులేటి సాయి నికేష్, రమేష్ నాయక్, కొండోజు శ్రీనివాస్, అంతటి శ్రీనివాస్ గౌడ్, లతా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఏర్పాటులో గిరిజన బిడ్డల త్యాగం మరువలేనిది

**గిరిజనులను నిర్లక్ష్యం చేసిన గత ముఖ్యమంత్రి కేసీఆర్**

**మాజీ ఎంపీ మధుయాస్కి గౌడ్**

ఎల్బీనగర్, 19 ఫిబ్రవరి :తెలంగాణ ఏర్పాటులో ఎంతోమంది గిరిజన బిడ్డల త్యాగం ఉందని, వారి పోరాటాన్ని , త్యాగాన్ని గుర్తించ కుండా గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అన్యాయం జరిగిందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను బుధవారం హస్తినాపురంలోని కాటం పార్వతమ్మ పార్కులో నిర్వహించారు. మధుయాష్కీ గౌడ్ తో పాటు మాజీ ఎంపీ రవీందర్ నాయక్ , సీనియర్ ఐఏఎస్ అధికారిణి బి.భారతి నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మధు యాష్కి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గిరిజనుల పక్షమేనని ఇందిరా గాంధీ హాయంలో గిరిజనులకు రిజర్వేషన్స్ కల్పించి వారికి అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించిన ఘనత కాంగ్రెస్ ది అన్నారు. ప్రభుత్వంలోనూ కేంద్ర మంత్రి గా బలరాం నాయక్ లాంటి బంజారా నాయకులకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. రవీందర్ నాయక్ ఎంపీగా తెలంగాణ కోసం ఎంతో పోరాటం చేశారని, తన రాజీనామాతో తెలంగాణ ఆవశ్యకతను చాటి చెప్పారని గుర్తు చేశారు. కానీ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బంజారాలను పట్టించు కోలేదని, గిరిజన తండాలను గ్రామపంచాయతీలు చేస్తామని పంగనామాలు పెట్టారని, పేద, గిరిజన పిల్లలు చదివే వేలాది ప్రభుత్వ పాఠశాలను మూసేశారని పేర్కొన్నారు. అంతేగా కుండా కెసిఆర్ తన పాలనలో పోడు భూములను, అసైన్డ్ భూములను పేదల నుంచి లాక్కున్నాడని ఆరోపించారు. గిరిజనలు తమ బిడ్డలను అమ్ముకునే దుస్థితికి కెసిఆర్ పాలన కొనసాగిందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మాత్రమే బంజారా గిరిజనులకు న్యాయం చేస్తుందన్నారు..



గిరిజనుల భూముల క్రయవిక్రయాలకు అనుమతి ఇచ్చే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. సంత్ సేవా లాల్ మహారాజ్ బోధనలను ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. యువత మద్యం బారిన పడకుండా అవగాహన కల్పించాలన్నారు. మాజీ ఎంపీ రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. తాను తెలంగాణ కోసం పార్లమెంట్ సభ్యుడిగా రాజీనామా చేసిన సమయంలో.. భావోద్వేగంతో మధుయాష్కి కన్నీరు పెట్టుకున్నారని గుర్తు చేశారు. సీనియర్ ఐఏఎస్ అధికారిని భారతి నాయక్, కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ఎల్బీనగర్ అధ్యక్షుడు రమేష్ నాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్, బుడ్డా సత్యనారాయణ, జయంతి ఉత్సవాల నిర్వాహకులు దంజిలాల్,వాసురామ్నాయక్, జానకిరామ్, పాండు నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.





## క్రీడల్లో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేత:

**- ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**

కల్వకుర్తి ఊర్కొండ ఫిబ్రవరి 19 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలం తిమ్మనపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి మిడ్జిల్ ఊర్కొండ మండల స్థాయి వాలీబాల్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు,నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, కరాటే అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరై వాలీబాల్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన మొదటి బహుమతి దాత ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ద్వితీయ బహుమతి దాత రాజేందర్ గౌడ్ షీల్డ్ బహుమతి దాత శివుడు మొదటి బహుమతి ఊర్కొండ పేట రూ “10,000 రూపాయలు మరియు సీల్డ్ ద్వితీయ బహుమతి రాణి పేట రూ “5000 రూపాయలు షీల్డ్ జట్టులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబ్ నాగర్ జిల్లా కౌన్సిల్ నెంబర్ లక్ష్మారెడ్డి, ఊర్కొండ మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ సుదర్శన్ మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు శివుడు బ్రహ్మాచారి సందీప్ కుమార్ మల్లేష్ కొమ్ము శ్రీను తిరుపతయ్య రాజు తిరుపతయ్య చిరు బాలస్వామి హరీష్ ప్రదీప్ ముత్యాలు మరియు గ్రామ పెద్దలు రాములు రమేష్ తిరుపతయ్య సుదర్శన్ మధుసూదన్ యువకులు శ్రీశైలం శ్రీకాంత్ రవి లింగం శ్రీకాంత్ శేఖర్ కృష్ణయ్య ఆంజనేయులు తేజ సాయి శేఖర్ ఉమ్మడి మండలం వివిధ గ్రామాల క్రీడాకారులు తిమ్మనపల్లి గ్రామ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## నల్లగొండ జిల్లా 45వ మహాసభలకు బయలుదేరిన ఎస్.ఎఫ్.ఐ నాయకులు

దేవరకొండ ఫిబ్రవరి 19 వార్త మిర్రర్ ::

ఈ నెల 19,20 తేదీలలోనల్గొండ పట్టనంలో జరిగే ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా 45వ మహాసభలకు బయలుదేరిన ఎస్.ఎఫ్.ఐ నాయకత్వంఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్లి మాట్లాడుతూ ...లి పోరాటాల పురిటి గడ్డ నల్గొండ పట్టణములో నల్లగొండ జిల్లా విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న 300 మంది విద్యార్థి ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరవుతరున్నారని ఈ మహాసభ లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపైన శాస్త్రీయ విద్యా విధానాన్ని వక్రికరిస్తూన్న ప్రభుత్వాలపై విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యలు- సవాలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమలు రూపొందించేదుకు ఉపయోగపడే పడతాయని అదేవిధంగా ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పించాలని అన్నారు,అదేవిధంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంటు 8243 వేల కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఆదుకోవాలని ప్రైవేటు విద్యాసంస్థలను క్రమబద్ధీకరణ చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని వారు అన్నారు.దేశ భవిష్యత్తు విద్యార్థుల చేత ఉంది కాబట్టి రానున్న రోజుల్లో బలమైన విద్యార్థిరంగా సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమాలను నిర్వహించడం కొరకు ఈ తరలి వెళ్ళున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్, దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు ఇద్దిరాములు,రాకేష్,ఆర్.చరణ్,ఆడెపు సిద్ధు,ఎం రాజు,రాకేష్,శ్రీకాంత్,నందిని, సరస్వతి, భరత్,యశ్వంత్, మనోజ్, గణేష్,వికాస్, లతానియల్,శరత్,విజయ్, రవి, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



## ఐక్యత ఫౌండషన్ సహకారంతో ఉద్యోగానికి ఎంపికైన 40 మంది మహిళలు

**- ఫౌండేషన్ చైర్మన్, టాస్క్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

కల్వకుర్తి ఫిబ్రవరి వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన మహిళా జాబ్ మేళలో ద్వారా ఎంపిక చేసిన 50 మంది మహిళలు తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో బుధవారం ఇంటర్వ్యూకి హాజరు కావడం జరిగింది. ఈ ఇంటర్వ్యూ ప్రక్రియలో ద్వారా 40 మంది మహిళలు ఉద్యోగం సాధించినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఉద్యోగానికి ఎంపికైన మహిళలు శుక్రవారం నుంచి విధులకు హాజరవుతారని తెలిపారు.ఈ సందర్భంగాఉద్యోగాలకు ఎంపికైన మహళలకుటాస్క్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలోఐక్యత సభ్యులు,కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే వేసవిలో రక్షిత మంచినీరును అన్ని గ్రామాలకు అందించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ**

మిర్యాలగూడ ఫిబ్రవరి 19:- (వార్త మిర్రర్ )రానున్న వేసవిలో తాగు నీటి సరఫరా ఇబ్బందులు లేకుండా చూడాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ కోరారు. బుధవారం మండల పరిషత్తు కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో తాగు నీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. బోర్లు ఎండిపోయి ఉంటే వ్యవసాయ బావులు అద్దెపై తీసుకుని సరఫరా చేయాలని కోరారు. మిర్యాలగూడ మండలంలో 18,000 ఇళ్లకు మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఉన్నాయని 58లక్షల లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నామని ఎంపీడీఓ ఏం. శేషగిరిశర్మ తెలిపారు. ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. అందులో అన్ని గ్రామాలకు పైప్ లైన్ ద్వారా రక్షిత మంచినీరు అందించాలని తెలిపారు. బోరు వెల్స్ కొరకు పైప్ లైన్ మొదలగు మరమ్మతుల కొరకు గ్రామపంచాయతీ నిధులను ఉపయోగించాలని కోరారు. పెద్ద అవసరాలు ఉంటే తెలియజేస్తే ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని అంతరాయం లేకుండా మంచినీటి సరఫరా ప్రజలకు అందజేయాలని కలెక్టర్ త్రిపాఠి ఆదేశించారు. సమావేశంలో మిర్యాలగూడ మండల ప్రత్యేక అధికారి బి. దేవ్ సింగ్, తహసిల్దారు ఎన్. హరిబాబు, మండల ఆర్డబ్లుఎస్ ఎఇఇ మౌనిక పాల్గొన్నారు.



## తుక్కుగూడ లో ప్రైమ్ కేర్ హాస్పిటల్ ను ప్రారంభించిన తీగల.

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( ధనుంజయ్ నేత ) ..ఫిబ్రవరి :19..మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నూతనంగా నిర్మించిన ప్రైమ్ కేర్ ఆసుపత్రిను ప్రారంభించిన మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి పలువురు నాయకులు ఈ సందర్భంగా తీగల ప్రైమ్ కేర్ హాస్పిటల్ యజమాన్యంతో మాట్లాడుతూ వ్యాధుల భారీన పడిన రోగులకు మంచి చికిత్స అందించాలని ఎటువంటి లోపం లేకుండా రోగులను చూడాలని తీగల కోరారు... పరిసర ప్రాంతాలలో ఉన్న వారు ప్రైమ్ కేర్ హాస్పిటల్ సేవలను ను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమ్ కేర్ హాస్పిటల్ యజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## చందన చెరువు కట్ట పైన ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( ధనుంజయ్ నేత ) ..ఫిబ్రవరి :19..మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి మరియు తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో హిందూ స్వరాజ్య సంస్థాపకుడు భారతమాత వీరపుత్రుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా చందన చెరువు కట్ట పైన వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా బిక్షపతి చారి మాట్లాడుతూ హిందూ హృదయ సామ్రాట్ ధర్మపరిరక్షణలో వీరవిరాట్ 17 ఏళ్లకే శత్రువు వెన్నులో వణుకు పుట్టించిన యోధుడు మొఘలులు సైతం వెనుకాడే విధంగా లక్ష సైన్యాన్ని తయారు చేసిన సమర్థుడు 27 ఏళ్ళపాటు యుద్ధభూమిలో వెన్నుచూపని శత్రుభయంకరుడు 300 కోటలకు అధిపతి 3 వేళ్ల ఏళ్లయినా తగ్గదు శివాజీ ఖ్యాతి మేరు నగధీరుడు.. మరాఠయోధుడు హిందూ బంధువులందరికీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు! తెలిపారు . ఈ కార్యక్రమంలో మీర్పేట్ బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్ గాజుల మధు మాజీ కార్పొరేటర్లు ఏ బీమ్ రాజు గౌరీ శంకర్ కీసర జమునా కృష్ణారెడ్డి . చెవ్వ శ్రవణ్ .సీనియర్ నాయకులు. స్థూల ప్రభాకర్ గడ్డం జగన్ . హర్పిత చారి హరిత రెడ్డి. వేణుగోపాల్ రెడ్డి చందు గోపీనాథ్ సుధాకర్ సీత చంద్రశేఖర్ రెడ్డి. నవీన్. రాపల్లి కృష్ణమాచారి. దయానంద్ చారి. స్వర్ణ చారి. చంద్రశేఖర్ చారి. బిజెపి రాష్ట్ర జిల్ల మున్సిఫల్ నాయకులు పాల్గొన్నారు..



## చత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవమే హిందూ సామ్రాజ్య దివాస్

### రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు బోడ యాదగిరి గౌడ్

హయత్ నగర్ శక్తి ఇన్ఫ్రా డెవలపర్స్ కార్యాలయంలో భవాని మాత భక్తుడు. మరాఠా మహావీరుడు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలకు. ముఖ్యఅతిథిగా బోడ యాదగిరి గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని బోడ వెంకటరమణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోడ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ ప్రజల కోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి. వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యాయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటుపడ్డ ఏకైక మహారాజు శివాజీ మహారాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, మోహన్ గౌడ్, మహేందర్ రెడ్డి, కిరణ్ గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు



## ఉన్నతమైన వ్యక్తిత్వం గల మహారాజుగా శివాజీ పేరు చరిత్రలో నిలిచిపోయింది

### ప్రముఖ న్యాయవాది ఆలేటి యాదగిరి సాగర్

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

రాజేందర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరాఠా మహావీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేందర్ నగర్ బార్ అసోసియేషన్ సభ్యులు హాజరై శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ యుద్ధ తంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాల న కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగన్యుడు అన్నారు. మంత్రి మండలి. విదేశాంగ విధానం. ప్రతిష్టమైన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేశాడు అని అన్నారు. ప్రజల కోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి. వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యాయం చేయక ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డాడు శివాజీ మహారాజ్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

దేవరకొండ ఫిబ్రవరి 19 వార్త మిర్రర్ ::

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని అంజయ్య కాలనీలో శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దేవరకొండ బిజెపి మున్సిపల్ అధ్యక్షులు వస్కుల సుధాకర్ మాట్లాడుతూ హైందవ జాతి రక్షణకై కత్తి పట్టిన శంకరుడు పరాయిపాలకులకు యమకింకరుడు దేశ రక్షణే ధ్యేయంగా.. ధర్మ రక్షణే ధ్యానంగా.. హిందుత్వమే ప్రాణంగా.. స్వాభిమానమే ఆయుధంగా.. జాతి పౌరుషాన్ని చాటిన శత్రు భయంకరుడు హిందూ హృదయ సామ్రాట్ శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల వెంకటేష్ గుండాల అంజయ్య, జల్దా భాస్కర్ , చండీశ్వర్ , రెడ్డి శంకర్,అర్ధం రమేష్, చిలక రాజు బిక్కు, పున్న వెంకటేష్, పగిళ్ళ రామ్, తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడలో రైతు భరోసా ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు

### ఎంఏఓ సైదానాయక్

మిర్యాలగూడ , ఫిబ్రవరి 19:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలోని రైతుల కోసం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోనీ రైతువేదికలో రైతు భరోసా ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని మండల వ్యవసాయ అధికారి డి. సైదానాయక్ బుధవారం తెలిపారు. రైతులు రైతు భరోసా పథకంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే ఫిర్యాదు కేంద్రంలో దరఖాస్తు చేసుకోగలరని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదానాయక్ కోరారు. కార్యక్రమంలో ఏఈఓ రమ్య, షఫీ, రమేష్ పాల్గొన్నారు

# బడ్జెట్లో ఉపాధి హామీకి 2.50000 కోట్లు కేటాయించాలి

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 19 వార్త మిర్రర్::కొండ మల్లేపల్లి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి బడ్జెట్లో 2.50000 కోట్లు కేటాయించి రోజు కూలి 600 రూపాయలు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కొండమల్లేపల్లి మండలం కొలుపుంతలపాడ్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశం లో కూలీల సమస్యలు తెలుసుకుని అనంతరం కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ ఫిబ్రవరి 1 పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కేవలం 86 వేల కోట్లు ఉపాధి హామీ కేటాయించటం వల్ల ఉపాధి హామీ కూలీలను పనికి దూరం చేయటం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికీ అమలు చేస్తున్న ఉదయం సాయంత్రం రెండుసార్లు పని ప్రదేశంలో ఫోటోలు తీసే విధానం వల్ల గ్రామీణ ప్రాంతంలో ఏజెన్సీ ఏరియాలో ఇంటర్నెట్ సపోర్ట్ చేయక పోవడం వల్ల ఫోటోలు అప్లోడ్ కాక పోవడంతో నేటికీ వేతనాలు చెల్లించలేని పరిస్థితి ఉన్నదని కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేకపోవడం వల్ల మూడు గ్రామపంచాయతీలు ఒకే ఫీల్డ్ అసిస్టెంట్ ఫోటోలు అప్లోడ్ చేయలేని పరిస్థితి ఉన్నది కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో 86 నుండి రెండు లక్షల 50 వేల కోట్లు పెంచి రోజు కూలి 600 రూపాయలు 200 పని దినాలు పెంచి పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ



చట్టాన్ని విస్తరింప చేయాలి సీనియర్ మేట్లను నియమించాలి ఫోన్ అప్లోడ్ చేసే విధానం రద్దు చేయాలి ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల బాధ్యులు ఏ వెంకటయ్య కూలీలు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో నిరసన

### ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని

మిర్యాలగూడ , ఫిబ్రవరి 19:-( వార్త మిర్రర్) 50 లక్షల 65 వేల కోట్ల రూపాయల కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కనీస కేటాయింపులు లేకపోవడం అన్యాయమని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు బడ్జెట్ రూపొందించకుండా దోపిడి వర్గాలకు అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం సిగ్గుచేటని ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఈ మేరకు ప్రజా వ్యతిరేక కార్పొరేట్ అనుకూల కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీ లాంటి కార్పోరేట్ శక్తుల కోసమే కేంద్ర బడ్జెట్ అన్నట్లుగా ప్రవేశపెట్టి రైతులను కూలీలను కార్మికులను మహిళలను సామాజిక తరగతులను విస్మరించారని కనీసం గతంలో కేటాయించిన విధంగానైనా ఈ బడ్జెట్లో నిధులు కేటాయించకుండా కోతలు విధించి ప్రజా వ్యతిరేక బడ్జెట్ గా దోపిడి వర్గాల పాలకులుగా నిరూపించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నెముక అయిన వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు నిధులు పెంచాల్సింది పోయి సబ్సిడీలు తగ్గించారని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి దొరకకుండా బడ్జెట్లో కోత విధించారని పంటల ధరల నియంత్రణకు బడ్జెట్ కేటాయింపులే లేవని ఈ బడ్జెట్ పేదలపై భారాలు- కార్పోరేట్ శక్తులకు వరాలు అన్న మాదిరిగా ఉన్నదని, ఇంకొక వైపు తెలంగాణ రాష్ట్రానికి ఏ విధమైన బడ్జెట్ కేటాయింపులు లేకుండా తీరని




అన్యాయానికి వివక్షతకు గురి చేశారని రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న ఒరిగింది శూన్యమని గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని పరిపూర్ణంగా అమలు చేసే విధంగా బడ్జెట్ లేదన్నారు. ఇప్పటికైనా దేశ ప్రయోజనాలను పేద మధ్యతరగతి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్రెడ్డి, వస్కుల మట్టయ్య, గోనె కుమారస్వామి, వరికుప్పల వెంకన్న, వనం సుధాకర్, పెద్దారపు రమేష్ ,యస్కే నజీర్ వస్కుల సైదక్క, పోతుగంటి కాశీ, నర్రా ప్రతాప్,వంగాల రాగసుద, కన్కం సంధ్య, మాస్ సావిత్రి, కన్నం వెంకన్న, గుండె బోయిన చంద్రయ్య, కుసుంబ బాబురావు, గడ్డం నాగార్జున, మాలోతు జబ్బార్ నాయక్, రాయబండి పాండురంగం, కంచ వెంకన్న పాల్గొన్నారు.



## నిబద్ధతకు మారుపేరు సిపెట్ గోవింద్ నాయక్ సంతాపసభ నివాళ్లు అర్పించిన నాయకులు

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 19:కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సెంట్రల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ప్లాస్టిక్ ఇంజనీరింగ్ టెక్నాలజీ(సిపెట్) ఉద్యోగి ఏఎస్ రావు నగర్ డివిజన్ భవానినగర్ కాలనీవాసి గోవింద్ నాయక్ లేనిలోటు తీర్చలేనిదని గోవింద్ మిత్రమండలి సభ్యులు అన్నారు.గత నాలుగు రోజుల క్రితం గుండె పోటుతో గోవింద్ నాయక్ మృతి చెందాడు.బుదవారం కాప్రా సర్కిల్ కుషాయిగూడ అన్నపూర్ణ ఎస్టేట్ లో గోవింద్ మిత్రమండలి అధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిదులుగా మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు,పావని, బిఆర్ఎస్ నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డిలు పాల్గొని గోవింద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. సిపెట్ ఉద్యోగిగా గోవింద్ నిభద్ధతతో పని చేస్తూ ఎంతో మంది విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించాలని కొనియాడారు.కార్యక్రమంలో అన్నపూర్ణ ఎస్టేట్ రాంమోహన్ రావు,వాసిరెడ్డిశివప్రసాద్,కొత్తపల్లి రాంబాబు,పెద్ది శ్రీనివాస్ గుప్తా,బదార్ల సాంబశివరావు,ఉప్పలపాటి రఘు,శ్రీనివాసరావు(శేషు), సిహెచ్ నాగభూషణం(భోస్) ,డి.నాగేశ్వరరావు,రామచంద్ర రాజు,డి.తారకేశ్వరరావు,ఎస్ఆర్ శ్రీనివాస్,సిపెట్ సంస్థ ఉద్యోగులు,భవానినగర్ కాలనీవాసులు తదితరులు నివాళ్లు అర్పించారు.





## తహసీల్దార్ కూతురు జన్మదినం...రక్తదానం పండ్ల పంపిణీ

మిర్యాలగూడ ఫిబ్రవరి 19:-( వార్త మిర్రర్) లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మిర్యాలగూడ తహసిల్దార్ ఎన్.హరిబాబు రెండవ కూతురు స్నికిత పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ తహసీల్దార్ హరిబాబు రెండు యూనిట్ల రక్తం దానం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్నటువంటి ఇన్ పేషెంట్లకు అరటి పండ్లు కమలాలు దానిమ్మ పండ్లు పంపిణీ చేశారు. అలాగే రెండు యూనిట్ల రక్తాన్ని రక్తదానం చేశారూ. కార్యక్రమంలో మిర్యాలగూడ, దామరచర్ల, మాడ్గులపల్లి తహసిల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్ లాల్, సురేష్ కుమార్, ఎంఈఓ బాలాజీనాయక్, ఆర్ఐలు రామకృష్ణ సత్యనారాయణ సతీష్, లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు యనగండ్ల లింగయ్య ట్రెజరర్ బియం.నాయుడు లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు పరమేష్, భాస్కర క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ ఏచూరి మురహరి భాగ్యలక్ష్మి దంపతులు, లయన్ లీడర్స్ సింగు రాంబాబు, గట్టు వెంకటేశ్వర్లు, సామ శ్రీనివాస్, ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ సమరథ్, డాక్టర్ల బృందం, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు



## సంజయ్ కాలనీలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేత

### బిఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షులు పొట్ట మధు

దేవరకొండ ఫిబ్రవరి 19 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో సంజయ్ కాలనీ లో స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నాలుగో తరగతి ఐదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 23వ తేదీన గురుకుల ప్రవేశ పరీక్షకు విద్యార్థులకు అవసరమైన పెన్నులు పరీక్ష ప్యాడ్లు లను దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షులు పోట్ట మధు విద్యార్థులకు అందజేశారు. అనంతరం పాఠశాలలో మొక్కను విద్యార్థుల ఉపాధ్యాయుల సమక్షంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల దశ నుండే విద్యార్థుల మానసిక స్థైర్యాన్ని కోల్పోకుండా ముందుకు సాగేందుకు ఇలాంటి పరీక్షలు దోహదపడతాయని ముఖ్యంగా విద్యార్థులకు గురుకుల లలో సీటు సాధించే దిశగా విద్యార్థు లు తూర్పు కావాలని ఆయన సూచించారు. విద్యార్థులు రాబోవు రోజులలో ఎంత ఉన్నత స్థాయి శిఖరాలు చేరుకోవాలని వాటిని సాధించే దిశగా విద్యార్థులు చదువుపై మరింత మక్కువ పెంచుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నాగిళ్ల సంతోష్ గుండు నరేష్ పొట్ట బిక్షపతి అంకురి సంతోష్ జిల్లా వెంకటేష్ శ్రావణ్ కుమార్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుంది అంతర్గత మార్కుల పరిశీలన సభ్యులు



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 19

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం ఇటిక్యాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, మానిటరింగ్ టీం సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ, వేముగంటి గిరిధర్ లు పదవ తరగతి అంతర్గత పరీక్షల,ఎఫ్.ఎ మార్కులను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని అన్నారు. వార్షిక పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించాలని ఆదిశగా విద్యార్థులు ఇష్టపడి చదివి ధైర్యం తో భయం లేకుండా పరీక్షలు వ్రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్, శ్రీధర్ జగన్, రాజేందర్, హరీష్, శ్రీదేవి, రాజేశం, సుజాత, సి ఆర్ పి సత్యనారాయణ పాల్గొన్నారు.




## అట్లాటిక్స్ ఈవెంట్స్ లో కట్కాపూర్ విద్యార్థినికి ద్వితీయ బహుమతి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 19

11వ తెలంగాణ రాష్ట్ర యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ లో 2025 ఫిబ్రవరి 18,19 తేదీ జరిగినటువంటి అట్లాటిక్స్ ఈవెంట్స్ లో జగిత్యాల జిల్లా, రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని మాదం వర్ష అండర్-16 లాంగ్ జంప్ లో త్వితీయ బహుమతి గెలుపొందినది. జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ అట్లాటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యం రెడ్డి, శ్రీలత, మహేష్ సభ్యులు అభినందించారు.